GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper.www.tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 317 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 25.05.2025 | పేజీలు : 3

# ప్రధానితో సీఎం రేవంత్ భేటీ



- రాష్ట్ర అభివృద్ధి అంశాల పై చర్చ
- పలు ప్రాజెక్టులపై ప్రస్తావన

**టి మీడియా,మే 24,ఢిల్లీ బ్యూరో:**తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గని మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ప్రధాన అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులను ప్రస్తావించిన ముఖ్యమంత్రి వాటి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ప్రధానమంత్రి ని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-II విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి గారు విన్నవించారు. గతంలో నిర్మించిన 69 కి.మీ ఫేజ్-I తరువాత నగర విస్తరణకు అనుగుణంగా 76 కి.మీ పొడవుతో ఐదు కారిడార్ల ఫేజ్-II ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. రూ. 24,269 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ జాయింట్ వెంచర్ (జెవీ) ప్రాజెక్టులో కేంద్ర వాటా 18 శాతం కాగా, రాష్ట్ర వాటా 30 శాతం. ఇటీవలి కాలంలో చెన్నై, బెంగళూరుకు ఆమోదించిన మెట్రో ప్రాజెక్టుల ఆధారంగా హైదరాబాద్ ప్రాజెక్టుకు కూడా అనుమతి ఇవ్వాలన్నారు.హైదరాబాద్ మహానగరం చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు ను



సమగ్రంగా అభివృద్ధి చేయాలని, ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా ఒకేసారి ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కోరారు. ఇప్పటికే భూ సేకరణలో పురోగతి ఉన్న ఉత్తర భాగం పూర్తయ్యేలోపు దక్షిణ భాగాన్ని చేపట్టకపోతే వ్యయం పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. భూసేకరణ వ్యయంలో 50 శాతం భారాన్ని భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు కు సమాంతరంగా 370 కి.మీ పరిధిలో రీజినల్ రింగ్ రైల్వే లైన్ నిర్మించాల్సిన అవసరం ఉందని, దీనికి కూడా కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని డ్రైపోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ లోని బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కోరారు. ఔషధ ఎగుమతులు, తయారీ రంగ అభివృద్ధికి ఇది ఎంతోఉపయోగపడుతుందన్నారు.ఇండియా సెమీకండక్టర్ మిషన్ కు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తోందని ప్రధానమంత్రి గాకి ముఖ్యమంత్రి తెలిపారు. సెమీకండక్టర్ పరిశ్రమలో తెలంగాణ కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ప్రముఖ ఆర్ డి కేంద్రాలు, మౌలిక వసతులు, నైపుణ్యం గల మానవ వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రతిపాదించిన ఐ ఎస్ ఎం ప్రాజెక్టుకు ఆమోదం తెలిస్తే, పెట్టుబడులు, ఉద్యోగాలు పెరుగుతాయన్నారు. హైదరాబాద్ మొదటి నుంచి రక్షణ రంగంలో కీలకంగా ఉంటోన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ రంగంలో ఎం ఎస్ యం ఈ లకు ప్రోత్సాహం అవసరమన్నారు. హైదరాబాద్ %-% బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణకు సమానంగా మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి తో ముఖ్యమంత్రి అన్నారు.

---

## అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
# స్లాట్ బుకింగ్

- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు
- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మిగతా 3లో..

# మాయ లేడీల బుట్టలో పడ్డారో

- పెళ్లి సంబంధాలు చూస్తామని..
- నకిలీ మ్యారేజ్ బ్యూరో


టిమీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో: మీరు ఒంటరిగా ఉంటున్నారా..? ప్రేమగా చూసుకునే తోడు కోసం పరితపిస్తున్నారా? డోంట్ వర్రీ.. మేమున్నామంటూ కొంతమంది భరోసా ఇస్తున్నారు. అందమైన ప్రకటనలతో టెంప్ట్ చేస్తున్నారు. అలాంటి వాటిని నమ్మారో మీకు రంగు పడ్డట్టే. మాయనగరంలో మాయ లేడీల బుట్టలో పడ్డారో మీ జేబుకి కత్తెరపడ్డట్టే..
వయసుమళ్లినఒంటరి పురుషుల్ని టార్గెట్ చేసి లక్షలు కాజేసిన కిలాడీలను సికింద్రాబాద్ మహంకాళి పోలీసులు అరెస్ట్ చేశారు. నైస్‌గా మాట్లాడి ఐస్ చేయడం.. మేమున్నామనే ధైర్యమిచ్చి క్షవరం చేయడం వీళ్ల మోడస్ ఓపెరాండి.

### ఆర్థిక ఇబ్బందుల్లోంచి గట్టేందుకు

కటారు తాయారమ్మ అలియాస్ సరస్వతి.. వయసు 65ఏళ్లు. ఏపీలోని కృష్ణాజిల్లాకు చెందిన ఈమె.. ప్రస్తుతం దిల్‌షుఖ్‌నగర్‌లోని పీ అండ్ టీ కాలనీలో ఉంటుంది. ఈమె పేరు కూనపరెడ్డి స్వాతి.. స్వస్థలం కొత్తగూడెం. ప్రస్తుతం ఉండేది మల్కాజిగిరిలోని సత్యానాగేంద్ర కాలనీలో. అనుకోకుండా ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందులు కారణంగా మరింత దగ్గరయ్యారు. అప్పుడే వీళ్ల మైండ్‌లో మ్యారేజ్ బ్యూరో ఫ్లాష్ అయింది. అలోచన రావడమే ఆలస్యం.. వెంటనే స్టార్ట్ చేశారు. ఇది 2019 ముచ్చట.

### పత్రికల్లో ప్రకటనలు

వయసుతో సంబంధం లేదు.. ప్రేమగా చూసుకుంటే చాలూ.. పెళ్లికి సిద్ధమంటూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చేవాళ్లు. అది చూసి వీళ్లను కాంటాక్ట్ అయ్యాడు ఖమ్మంజిల్లాకు చెందిన ఓ పెద్దాయన. ఆయన హైదరాబాద్‌కు వచ్చి రాగానే ఓ హెూటల్‌లో పెళ్లి చూపుల తతంగాన్ని




మమ అనిపించేశారు. ఆ తర్వాత తాళిబొట్టు.. అంటూ జువెల్లరీ షాప్‌కి తీసుకెళ్లి నగలు కొన్నారు. లక్షా 77వేల రూపాయల బిల్ చేశారు. ఆ మరుసటి రోజు ఫోన్ స్విచాఫ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగి దగ్గర రూ.14లక్షలు తాయారమ్మ, స్వాతి చేతిలో మోసపోయాననని గ్రహించిన వృద్ధుడు మహంకాళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ పెద్దాయనే కాదూ.. అంతకుముందు చాలామందిని చీట్ చేశారు. ఓ రిటైర్డ్ ఉద్యోగి ఐదేళ్ల క్రితం భార్య చనిపోగా కొడుకు దగ్గర ఉంటున్నాడు. వీళ్లిచ్చిన ప్రకటన చూసి సంప్రదించాడు. ఆయన దగ్గర విడతల వారీగా 14లక్షలు బ్యాంక్ ఖాతాలో వేయించుకుని ముఖం చాటేశారు. ఇలా చెప్పుకుంటూ వెళ్తే స్వాతి, తాయారమ్మ బాధితుల్లో చాలామంది ఉన్నారు.ఎవరైనా ఒంటరి పురుషుల్ని పెళ్లి చేసుకుంటామని వస్తే.. ఒకటికి రెండుసార్లు క్రాస్ చేక్ చేసుకోవాలని సజెస్ట్ చేస్తున్నారు పోలీసులు. అవసరాన్ని క్యాష్ చేసుకునేందుకు తాయారమ్మ, స్వాతిలాంటి వాళ్లు చాలామంది ఉన్నారు. ఏ మాత్రం అవకాశం ఇచ్చినా డబ్బు, సమయం వృధా చేసుకున్నట్టే. ఇక హెూటల్‌లో పార్కులో పెళ్లి చూపులంటే కచ్చితంగా అనుమానించాల్సిందే.

---




# టీమిండియాలా
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**టీ మీడియా,మే 24,ఢిల్లీ బ్యూరో :** నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశంలో దేశ అభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టి సారించారు. అన్ని రాష్ట్రాలు కలిసి పనిచేసి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఒక రాష్ట్రం, ఒక ప్రపంచ పర్యాటక గమ్యస్థానం అభివృద్ధి గురించి కూడా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నమూనాను ప్రశంసిస్తూ, ఇతర రాష్ట్రాలు కూడా దీనిని అనుసరించాలని ప్రధానమంత్రి కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాలా కలిసి పనిచేయాలి.. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపుప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి

మిగతా 3లో..

---

# అందరికీ ఉద్యోగ ఉపాధి లక్ష్యం

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**టీ మీడియా,మే 24,వైరా :**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీల సహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్,విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్,హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని అన్నారు. విద్యుత్ విషయంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు.గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయంఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యే తో కలిసి భట్టి అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, , సింగరేణి సిఎండి బలరాం నాయక్ , రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి ,నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు , సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, మేడ ధర్మారావు , స్వర్ణ నరేందర్, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, కోసూరు శీను , దొబ్బల సౌజన్య , నంబూరి కనకదుర్గ,ధర్నా రాశేఖర్, కొప్పురావూరి శబరి నాథ్ , మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకి అఖిలపక్ష ఐక్యవేదిక నివాళులు



**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే జయ రాములుకి అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ నేతృత్వంలో వారి కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నేతలు, బీసీ సంఘాలు ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో, జయరాములు ప్రజా ప్రయోజన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు నాయకులు భావోద్వేగంగా మాట్లాడారు. జయరాములు అవినీతి లేకుండా ప్రజలకు నిస్వార్థంగా సేవలందించారని, అధికారులకు ప్రజల కోసం పనిచేయించే ధైర్యం ఉన్న నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. ఎర్ర బస్సులో ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు పరిష్కరించారని, ఆయన కాలంలో ఒక్క రూపాయి అవినీతి కూడా జరగలేదని నాయకులు కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా అఖిలపక్ష ఐక్యవేదిక బడుగు వర్గాల గొప్ప నాయకులను గుర్తుచేస్తూ వర్ధంతులు, జయంతులు నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం రేకెత్తించేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో మర్చిపోయిన ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలను ఆదర్శంగా తీసుకొని వీరి స్మరణ సభలను నిర్వహించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, కళాకారుడు రాజారాం ప్రకాష్ బృందం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిజిఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, టిడిపి జిల్లా నాయకులు కొత్త గొల్ల శంకర్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, శ్రీనివాసులు, సురేష్, రాముడు, నాగరాజు, రామస్వామి, శ్రీను, విజేత రాములు, పెద్దమందడి అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం, టీ మీడియా బ్యూరో గంధం రవికుమార్, శ్రీరంగాపురం మేకల అశోక్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు రామస్వామి, కురుమూర్తి,నాగరాజు, సాయి యాదవ్, మురళీకృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ స్మృతిసభ ద్వారా జయరాములు ప్రజా సేవలు మరింత ముందుకు పోవాలని, ఈ తరం నాయకులకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు.

# వల్లభనేని వంశీకి తీవ్ర అస్వస్థత

**టీ మీడియా,మే 24,విజయవాడ :**



గన్నవరం మాజీ శాసనసభ్యుడు, వైసిపి నేత వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన కంకిపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. నకిలీ ఇళ్ల పట్టాలకు సంబంధించిన కేసులో వంశీ కంకిపాడు పోలీసుల కస్టడీలో ఉన్నారు. ఇప్పటికే శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వంశీకి పోలీసుల కస్టడీలో ఆరోగ్య పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించింది. వాంతులయ్యి నిలబడలేక, కూర్చోలేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన పోలీసులు వెంటనే ఆయన్ను కంకిపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. వంశీ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఆయన భార్య పంకజశ్రీ వెంటనే కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అలాగే, కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని ఆసుపత్రికి వచ్చి వంశీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వంశీ కుటుంబ సభ్యులు ఆయన ఆరోగ్యం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ %% వల్లభనేని వంశీకి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం ఆయన ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల దృష్ట్యా, కంకిపాడు ఆసుపత్రి నుంచి మెరుగైన సౌకర్యాలున్న ఎయిమ్స్ వంటి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

# చిన్నారిపై అత్యాచార ఘటన

- బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం
- జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్




**టీ మీడియా,మే 24,జమ్మలమడుగు (కడప) :** చిన్నారి దీక్షిత మరణం చాలా బాధాకరం, నిందితునిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సిపిఎం, దళిత సంఘాల నేతలు, కుటుంబ సభ్యులు కలిసి దీక్షిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడిని శిక్షించాలంటూ కడప జిల్లా స్థానిక పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నాకు దిగారు. ధర్నా స్థలానికి ఆర్డిఓ ఆదిమూలపు సాయి శ్రీ, డిఎస్పి వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి లు చేరుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి మార్చురీ లో ఉన్న చిన్నారి దీక్షిత మృతదేహాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు చూశారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల చిన్నారిని ఇలా అత్యాచారం చేసి చంపివేయడం మనసును కలిసివేసిందన్నారు. బాధాకరమైన సంఘటన అని, సమాజంలో మార్పు రావాలని అన్నారు. ఎవరు కూడా ఇలాంటి ఆలోచన చేయకూడదన్నారు. చట్టప్రకారం ఏం చేయాలో అది చేస్తామన్నారు. నిందితుడికి అన్ని రకాలుగా పూర్తిగా శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. దీక్షిత కుటుంబానికి ఉద్యోగం, ఇల్లు, ఇంటి స్థలము మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. తక్షణ సాయం కింద రూ.5 లక్షలు అందజేసి, ఎఫ్ఐఆర్ మేరకు మిగతా పరిహారము వెల్లడిస్తామన్నారు. దీక్షిత తల్లిదండ్రులు స్నేహ, ప్రభుదాసులు, బంధువులు కలిసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వెంకటస్వామి, మర్రి ప్రకాశం, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏసుదాసు, సిపిఐ మిడుతూరు ప్రసాదు, దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు కోలా ప్రసాదు తదితరులు దీక్షిత కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నాలో పాల్గొని కలెక్టర్ ను కోరారు.

**గ్రామస్తుల ఆగ్రహం-నిందితుడి ఇల్లు నేలమట్టం**

గ్రామంలో ఇలాంటి వ్యక్తి ఉండకూడదంటూ గ్రామస్తులంతా కలిసి జేసిబి తో నిందితుడి ఇంటిని నేలమట్టం చేశారు. నిందుతుడు దూదేకుల రహముతుల్లా మోరగుడి గ్రామానికి చెందినవాడు. ఇతని తల్లి కువైట్ లో ఉందని చెబుతున్నారు. ఇతడు తాగుడుకు బానిసై సైకోలా ప్రవర్తిస్తాడని స్థానికులు చెబుతున్నారు. అతని ఇల్లు కూడా ఆయకంలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బోధన విధానంలో మార్పులకై శిక్షణ




**టీ మీడియా ,మే 24 ,అమరచింత :** మండలస్థాయి శిక్షణ కార్యక్రమం అమరచింత మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ ఆధ్వర్యంలో మే20 న నుండి మే 24 వరకు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5 రోజులు విజయవంతంగా పూర్తిచేయనైనది, ఇట్టి శిక్షణ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్, టీవీఎస్ పాఠంశాలలో జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఆర్పీలు తెలుగు: రాములు ,హరిత, ఇంగ్లీష్ :సుధారాణి అనిల్ కుమార్ రెడ్డి, మ్యాథ్స్: కృష్ణయ్య ,ఎం రాజు, ఈవీఎస్: మాసూం బి, సుమతి, ,ఉపాధ్యాయుల భోధన విధానంలో మార్పులకై, విద్యార్థులలో అభ్యసన సామార్థ్యాలను పెంపోందించుటకై మరియు వివిధ పాఠ్యాంశాలలో భోధనపరంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, ఏఐ మూల్యాంకన పద్ధతులు మొదలగు వాటి గురించి సవివరంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దు

**-బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**టీ మీడియా, మే 24, మేడ్చల్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల లో అభివృద్ధి పనుల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టవలసిన చర్యలను అధికారులు చేపట్టి అభివృద్ధి పనులను పూర్తిచేయాలని, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ కమీషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మెర్వో, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, విద్యాశాఖ లతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# బ్యాండ్ సిబ్బందినే వదల్లేదు

**- రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై**




**టీ మీడియా,మే 24,జగద్గిరిగుట్ట :** శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని ఓ బ్యాండ్కు చెందిన వాహనాన్ని, సామగ్రిని ఓ ఎస్సై సీజ్ చేసి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బల్కంపేటకి చెందిన జారీ కమల్ బ్యాండ్ సిబ్బంది జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ శుభకార్యానికి హాజరై బ్యాండ్ వాయించారు. ఈ క్రమంలో అక్కడి వచ్చిన ఎస్సై శంకర్? శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని ఆ బ్యాండ్?కు చెందిన వాహనాన్ని, సామగ్రిని సీజ్? చేశారు. ఆ తర్వాత వాహనం, సామగ్రి తిరిగి ఇచ్చేందుకు రూ.15 వేలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో జగద్గిరిగుట్టకు చెందిన నాగేందర్ను మధ్యవర్తిగా పెట్టుకొని ఆ మొత్తాన్ని అతనికి ఇవ్వాలని బాధితుడికి సూచించగా, ఎస్సై వేధింపులు తాళలేక బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. శనివారం ఉదయం బాధితుడు రూ.15 వేలు డబ్బును తీసుకొని మధ్యవర్తి నాగేందర్కు అందించాడు. అతడు ఆ మొత్తాన్ని ఎస్సైకు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వేచి చూసి రెడ్హ్యాండెడ్గా వారిని పట్టుకున్నారు. అవినీతికి పాల్పడిన ఎస్సై శంకర్, అతనికి సహకరించిన నాగేందర్పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు.

# విద్యారంగంగం పై సమీక్ష చేయాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**



**టీ మీడియా,మే 24,గోదావరిఖని :** గోదావరిఖని లోని భాస్కర్ రావు భవన్ లో శనివారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరై,మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగం పై సమీక్ష చేయాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థల్ని సీజ్ చేసే చట్టం తేవాలని,రాష్ట్రంలో 12 ప్రభుత్వ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసి వేయకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం నగర అధ్యక్షులు మాతంగి సాగర్,ధనాల ఉదయ్, ఎల్కపల్లి వెంకట సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎంపిక



**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధిష్టానం మేరకు వనపర్తి జిల్లా కడుకుంట్ల గ్రామంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షుడు. రాములు గౌడ్, ఉపాధ్యక్షుడిగా మాల విజయ్ కుమార్, దేశి నరేష్, ప్రధాన కార్యదర్శి పండుగ మన్యం, సోషల్ మీడియా ఇంచార్జ్ గా ఆడెం శివకుమార్ యాదవ్ ను కడుకుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నేను హెల్మెట్ ధరించి ఉంటే..

**-కంటతడి పెట్టిస్తున్న పోస్టర్!**




**టీ మీడియా,మే 24, చిట్యాల:** ఇటీవల కాలంలో మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మానవ తప్పిన ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వాలు ఎన్ని నిబంధనలు పెట్టినా.. వాహనదారులు మాత్రం ఉల్లంఘిస్తూనే ఉంటారు. కొందరు తమ నిర్లక్ష్యంతో ప్రాణాలు పోగొట్టుకుని కన్నవారికి కడుపుకోతను మిగులుస్తున్నారు. తాము ఎదుర్కొన్న కడుపు కోతా మరే తల్లిదండ్రులకు రావద్దు అంటూ ఆ తల్లిదండ్రులు ఏం చేశారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అంతటి అంజయ్య, సావిత్రమ్మ దంపతులు గీత కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు అజయ్ కుమార్ గౌడ్(26) ఓ ఫార్మసీ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇంటికి పెద్ద కొడుకు కావడంతో స్థానికంగా ఉంటూ, తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మే నెల 18వ తేదీన వలిగొండలోని ఓ వివాహానికి అజయ్ కుమార్గౌడ్ బైక్పై వెళ్లాడు. పెళ్లికి హాజరై రాత్రివేళ వెలిమినేడుకు తిరుగు ప్రయాణమయ్యాడు. వలిగొండ మండలం ప్రొద్దుటూరు గ్రామ పరిధిలోకి రాగానే బైక్ అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టింది. దీంతో అజయ్ కుమార్ కాల్వలో పడిపోవటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. చేతికి అంది వచ్చిన కొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తీరని గర్భశోకంతో ఆ తల్లిదండ్రులు అల్లాడిపోయారు. తల్లిదండ్రులు నిర్వహించిన అజయ్ కుమార్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల్లో.. 'నేను హెల్మెట్ ధరించి ఉంటే ఈ రోజు మీ అందరితో కలిసి ఉండేవాడిని.. బైక్ నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ను ధరించాలి' అంటూ అజయ్ కుమార్గౌడ్ మాట్లాడినట్లుగా కుటుంబ సభ్యులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లను గ్రామంలోని రెండు చోట్లు ఏర్పాటు చేశారు.ప్రాణం విలువ తెలిసేలా చేస్తున్న ఈ ఫ్లెక్సీలు అందర్నీ ఆలోచింపజేస్తున్నాయి. హెల్మెట్ ధరించకపోవటంతో రోడ్డు ప్రమాదంలో కొడుకును కోల్పోయామని, తమకు మిగిలిన కడుపుకోత మరే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు గర్భ శోకం రాకూడదంటే యువకులు హెల్మెట్ ధరించాలని కోరుతున్నారు. కుటుంబ సభ్యులు రూపొందించిన పోస్టర్ పలువురిని కంటతడి పెట్టిస్తోంది. వాహనదారుల్లారా.. బైక్ ఎక్కేటప్పుడు ఒక్కసారి ఆలోచించండి.

# చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మే 24, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారిని సంప్రదించగా వెంటనే స్పందించి




రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/-, ల ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించారు . కావున ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు బోదాస్ గట్టయ్య- 60,000/-, ప్రగతి నగర్ వాసులు పోసాని సీత కళ్యాణి - 60,000/-, 132 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు నార్లకంటి కృష్ణ -60,000/-, చింతల్ వాసులు దార శాంతి స్వరూప్-60,000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు ఇందుర్తి రఘుపతి రావు -60,000/-, కుత్బుల్లాపూర్ వాసులు కావడి భాగ్యలక్ష్మి -47,500/-, 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/- సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంతలో సౌకర్యాలు కరువు

- ఆదాయమున్న అభివృద్ధిలో సున్నా
- రోడ్డు పైనే విక్రయాలు





**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పశువుల సంతలో సౌకర్యాలు కరువు, మున్సిపాలిటీకి ఆదాయమున్న అభివృద్ధిలో సున్నా కనిపిస్తుంది. రోడ్డుపైనే మేకలు, గొర్రెలు, పొట్టేలు, కోళ్లు, పశువుల విక్రయాలు జరుగుతున్నాయి. పెబ్బేర్ పోయే రోడ్డుపైనే వాహనాలు నిలుపుతో ప్రయాణానికి ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. పశువుల సంతలో ఎలాంటి మౌలిక వసతులు కనిపించడం లేదు. గతంలో పశువుల సంత సంత బజార్ లో ఉండేది. అక్కడి నుంచి కొత్త బస్టాండ్, అనంతరం మరికుంట దగ్గర ఉండే మెడికల్ కాలేజ్ దగ్గర రైతులు, వ్యాపారులు విక్రయాలు జరుపుతున్నారు. అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారు. శినివారం వస్తే సంతకు పశువులను విక్రయించేందుకు మార్కెట్కు పశువులను తరలిస్తే అక్కడ రైతులకు సరియైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా వేలం పాట ద్వారా లక్షల రూపాయలు పురపాలక సంఘానికి సమకూరుతున్న రైతుల గోడు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరంలో పశువుల సంత నిర్వాహణకు, మేకల నిర్వాహణకు, కూరగాయల మార్కెట్ నిర్వాహణకు, వేలంపాట ద్వారా ఇంచుమించు లక్షల్లో ఆదాయం వస్తున్న పురపాలక సంఘానికి ఆదాయం వచ్చేలా ఆలోచన చేస్తున్న పురపాలక సంఘం అధికారులు మాత్రం సుదూర ప్రాంతాల నుంచి వ్యాయాపాయాసాలకు ఓర్చి మార్కెట్ కు వస్తే వారికి కనీసం తాగునీటి సౌకర్యం కల్పించడంలో విఫాలామవుతున్నారు. పట్టణంలో శినివారం పశువుల సంతలో పశువులు ఎండకు ఎండుతూ వానకు నానుతూ ఉన్నాయి. రైతులు చెట్ల పక్కన నీడ ఉంటే అక్కడే కూర్చుని సేద తీరుతున్నారు. పశువులు మాత్రం ఎండలోనే ఉంటున్నాయి. తాగడానికి నీటితోట్లు లేవు, రైతులు తాగడానికి వారికి కూడా నీళ్లు లేవు నీడ లేదు. ఇలా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. మున్సిపల్ ఖజానాను నింపుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ ప్రజల అవసరాలను గుర్తించలేకపోతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పశువుల సంతకు స్థలాన్ని ఏర్పరిచి, పశువుల సంతలో పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేయాలి, పశువుల నీటి వసతి కోసం బోరుబావిని తవ్వించాలి, రైతుల కోసం షెడ్లు ఏర్పాటు చేయాలి, తాగునీరు మరుగుదొడ్లు వసతి కల్పించాలి, కానీ ఇవేవీ పట్టవు రైతుల నుంచి దోచుకోవడమే తప్ప వారికి కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వేల రూపాయల అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో పశువులను అమ్మి వాటికి వడ్డీలు చెల్లించేందుకు కూడా రైతులు తంటలు పడుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రతి శినివారం పశువుల సంత జరుగుతోంది. దీనికి జిల్లాలోని మండలాల నుంచి వచ్చిన రైతులు వ్యాపారాలు ఇక్కడ క్రయవిక్రయాలు జరుపు తుంటారు. పశువుల అంగడిలో కనీస సౌకర్యాలు కల్పించే నాధుడు లేక ఉనికి కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు పశువుల క్రయవిక్రయాల అడ్డగా విరజిల్లిన పశువుల అంగడి నేడు వెలవెల బోతుంది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సంతకు వచ్చిన రైతులకు పశువులకు నీడ, నీటి తొట్లు సరియైన వసతులు కల్పించాలని కోరుతున్నారు.



# కాళేశ్వరం వెళ్లే దారిలో భారీగా ట్రాఫిక్ జామ్

- 8 కిలో మీటర్ల మేర స్తంభించిన వాహనాలు

**టీ మీడియా,మే 24, కాళేశ్వరం :** వారాంతం కావడంతో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనానికి ప్రజలు పోటెత్తుతున్నారు. పుష్కరాలు మరో రెండు రోజుల్లో ముగియనుండటంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది. ప్రైవేట్ వాహనాలు భారీ ఎత్తున రావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. మద్దులపల్లి-కాళేశ్వరం మార్గమధ్యలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కాళేశ్వరానికి సమీపంలో 8 కిలో మీటర్ల మేర వాహనాలు స్తంభించాయి. 4 గంటలుగా ట్రాఫిక్జామ్ కావడం, తాగునీరు సౌకర్యం లేక భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు వాహనాలలో : భక్తులు భారీగా బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలలో కాళేశ్వరం చేరుకుంటున్నారు. వ్యక్తిగత వాహనాలతో రద్దీ పెరగడంతో అన్నారం మూల మలుపు వద్ద, కాళేశ్వరం, మహాదేవపూర్ వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు కలుగజేసుకుని ట్రాఫిక్?ను నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. నడుచుకుంటూ రావడానికి దారి మధ్యలో తాగునీటి సౌకర్యాలు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు దూరంలో చేయడంతో అక్కడి నుంచి కాలినడకన భక్తులు నడవాలంటే ఇబ్బందిగా ఉందని భక్తులు వాపోతున్నారు. కాళేశ్వరంలో భారీ వర్షం కురవడంతో ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రాంతంలో మొత్తం నీరు చేరి ఇబ్బంది జరుగుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆ ఇబ్బందిని కలుగకుండా మరో ప్రాంతానికి తరలించి ఎప్పటికప్పుడు వాహనాలను సాఫీగా సాగేలా చూస్తున్నామని, భక్తులు ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి సరస్వతి ఘాట్ వరకు ఉచితంగా షటిల్ బస్సులు ఏర్పాటు చేశాం. రద్దీకి తగ్గట్లుగా వేర్వేరు ప్రాంతాల నుంచి 85 బస్సులు నడుపుతున్నాం. పుష్కరాలకు వచ్చే భక్తులు ఉచితంగా ఈ సేవలు వినియోగించుకోవచ్చు' - రాహుల్ శర్మ, జయశంకర్ భూపాల్?పల్లి జిల్లా కలెక్టర్కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు తెలంగాణ వారే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తుల పుణ్య స్నానాలతో త్రివేణీ సంగమం భక్త జన సంద్రంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పుష్కర ఘాట్లకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు కోటిన్నర మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారని అధికారులు వెల్లడించారు. ఘాట్లో సాయంత్రం జరుగుతున్న కాశీ పండితుల సరస్వతీ నవరత్న మాల హారతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జోరువర్షాన్ని సైతం లెక్కచేయకుండా హారతిని భక్తులు నిండి కనులతో వీక్షించి తన్మయత్వం చెందుతున్నారు. సోమవారంతో(మే 26) సరస్వతి పుష్కరాలు ముగియనున్నాయి. వారాంతాలు కూడా కలసి రావడంతో భక్తుల తాకిడి పెరుగుతోంది.

# కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

- 16 ఏళ్ల తర్వాత తొలిసారి
- 8 రోజుల ముందే వచ్చే

**టీ మీడియా,మే 24,ఢిల్లీ బ్యూరో:** గత కొన్ని రోజులుగా భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు గుడ్ న్యూస్. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. దీంతో 2009 తర్వాత భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. అంటే 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతు పవనాలు అంచనాల కంటే ముందుగా వచ్చేశాయి.చివరిసారిగా 2001, 2009లో రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఆ రెండేళ్లలో మే 23నే కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు భారతదేశంలో ప్రవేశిస్తాయి. అయితే 1918లో అత్యంత వేగంగా మే 11న కేరళను తాకి రికార్డు సృష్టించాయి. ఆలస్యంగా ప్రారంభమైన రికార్డు 1972లో నమోదైంది. ఆ ఏడాది రుతుపవనాలు జూన్ 18 నాటికి ప్రారంభమయ్యాయి. గత 25ఏళ్లలో 2016లో ఆలస్యంగా రుతుపవనాలు జూన్ 9న కేరళలోకి ప్రవేశించాయి. గతేడాది మే 30న, 2023లో జూన్ 8, 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్ 1, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించాయి. ఈ సారి అన్నింటికంటే వేగంగా కేరళను తాకి 16 ఏళ్ల తర్వాత రికార్డు సృష్టించాయి.

### దక్షిణాది రాష్ట్రాల్లో వాతావరణం



దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, దక్షిణ కర్ణాటక, కొంకణ్, గోవాలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీస్తాయని పేర్కొంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

### పశ్చిమ రాష్ట్రాల అంచనా

దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడి మే 24 ప్రారంభంలో రత్నగిరికి వాయువ్యంగా 40 కి.మీ దూరంలో కేంద్రీకృతమవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తూర్పు వైపునకు కదిలి శనివారం రత్నగిరి, దపోలి మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహారాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం మధ్యాహ్నం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముంబయిలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఆ సమయంలో గంటకు 40- 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది.భారత వాతావరణ శాఖ గోవాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆదివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముందు జాగ్రత్త చర్యగా నదులు, జలపాతాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొంది. గత 24 గంటల్లో గోవా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఉత్తరాది రాష్ట్రాల అంచనామే 24న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జమ్ముకశ్మీర్, లద్దాఖ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే కొన్ని రోజుల్లో ఝార?ండ్ అంతటా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది.మే 24-26 మధ్య బంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, బిహార్ లో ఉరుములు, ఈదురుగాలులుతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం, ఆదివారం మధ్యప్రదేశ్, బిహార్ లో గంటకు 50-70 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. అండమాన్ నికోబార్ (మే 24-26), విదర్భ, ఛత్తీస్ గఢ్ (మే 24), బిహార్ (మే 25), ఒడిశా (మే 24, మే 27-29), బంగాల్, సిక్కిం (మే 28-29) లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఖనిలో కుప్పకూలిన భవనం

### -అక్రమ నిర్మాణాల కూల్చివేస్తుండగానే

**టీ మీడియా,మే 24రామగుండం :** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఆక్రమించి ఉన్న భవనాలను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇవాళ గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలో ఓ భవంతిని కూల్చివేస్తున్న సమయంలో పెను ప్రమాదం తప్పింది. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో బిల్డింగ్ ముందు భాగాన్ని జేసీబీతో కూలుస్తున్నారు. ఈ సమయంలోనే అకస్మాత్తుగా భవనం మొత్తం కుప్పకూలింది.భవనం పెద్ద శబ్దంతో కుప్పకూలడంతో పెద్ద ఎత్తున దుమ్ము గాల్లోకి లేచింది. దీంతో అక్కడున్న మున్సిపల్ సిబ్బంది, స్థానికులు భయంతో పరుగులు తీశారు. భవనం శిథిలాలు పడటంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. అయితే పోలీసులు ముందుగానే రోడ్డుపై రాకపోకలు నిలిపివేయడంతో పాటు విద్యుత్ సరఫరా ఆపేయడంతో ఎలాంటి సమస్య రాలేదు.




కూలిన భవనం

#### డ్రైవర్ గాయాలు

భవనం ఒక్కసారిగా కూలడంతో జేసీబీపై భవనం శిథిలాలు పడ్డాయి. ఈ ఘటనలో జేసీబీ డ్రైవర్‌కు గాయాలు కావడంతో వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాగా పాత భవనం కావడం, పిల్లర్లు శిథిలావస్థకు చేరడంతో భవనం ఒక్కసారిగా కూలిందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన -మెకానిక్ శ్రీను

**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పానగల్ మండలం కిష్టాపూర్ తాండ వాస్తవ్యులు రాత్లావత్ లక్ష్మి నాగేంద్రం ఆహ్వానం మేరకు వారి కుమారుడు అయిన రాత్లావత్ చెన్నయ్య వివాహానికి వారి గ్రామం అయినా కిష్టాపూర్ తాండ లో హాజరై నూతన వధూవరులు అయినటువంటి రాత్లావత్ చెన్నయ్య, నందిని లను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని వనపర్తి పట్టణ 22వ వార్డు నాయకులు ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను ఆశీర్వదించారు. ఇట్టి వివాహానికి మెకానిక్ శ్రీను కుటుంబ సభ్యులతో పాల్గొన్నందుకు నూతన వధూవరులు చాలా సంతోషపడ్డారు.



## అవన్ని తప్పుడు కథనాలు

### - మిస్ వరల్డ్ సంస్థ చైర్‌పర్సన్ జూలియా మోర్లే

**టిమీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో** : ఇండియా లో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీల నుండి మిస్ ఇంగ్లాండ్ 2025 - మిల్లా మాగీ వైదొలగిన విషయాలపై మిస్ వరల్డ్ సంస్థ స్పందించింది. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై మిస్ వరల్డ్ సంస్థ చైర్‌పర్సన్, సిఇవో జూలియా మోర్లే స్పందించారు. ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలను ఖండించారు.ఈ నెల ప్రారంభంలో, మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తన తల్లి, కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి కారణంగా ఈ పోటీల నుంచి విరమించుకోవాలని సంస్థను కోరినట్లు ఆమె తెలిపారు. మిల్లా పరిస్థితిని అర్థం చేసుకొని జూలియా మోర్లే వెంటనే స్పందించి, ఆమె కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా పరిగణించారు. తక్షణమే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపే ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.మిస్ మిల్లా మిస్ వరల్డ్ పోటీల నుండి వైదొలిగిన తర్వాత, మిస్ ఇంగ్లాండ్ 1వ రన్నరప్ అయిన మిస్ షార్లెట్ గ్రాంట్ ఆమె ఇంగ్లాండ్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ముందుకొచ్చారని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ షార్లెట్ బుధవారం ఇండియా కు చేరుకున్నారని, మిస్ వరల్డ్ సోదరభావంతో ఆమెను పోటీలలో పాల్గొనటకు అనుమతించడం జరిగిందని ఈ పోటీలలో ఆమె పాల్గొంటున్నారని ఆ ప్రకటనలో తెలిపారు.ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై, కొన్ని మీడియా సంస్థలు మిల్లా మాగీ పోటీలలో ఎదుర్కొన్న అనుభవాలపై తప్పుడు, అపవాదకరమైన కథనాలను ప్రచురించినట్లు సంస్థకు తెలియడంతో ఆ ఆరోపణలను ఖండిస్తూ, ఆ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు.మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ సమయంలో మిస్ మిల్లా మాగీ స్వయంగా వ్యక్తపరిచిన భావాలు, ఎడిట్ చేయని వీడియో క్లిప్ లను మిస్ వరల్డ్ సంస్థ విడుదల చేసింది. అందులో ఆమె ఆనందాన్ని, కృతజ్ఞతను, ఈ అనుభవాన్ని మెచ్చుకుంటూ మాట్లాడిన దృశ్యాలు కూడా ఉన్నాయి. తాజాగా ప్రచురితమైన తప్పుడు కథనాలు నిరాధారమైనవని, ఆ ఆరోపణలను ఖండిస్తూ జూలియా మోర్లే ఆ ప్రకటనలో వివరించారు.మిస్ వరల్డ్ సంస్థ నిజాయితీ, గౌరవం, "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే విలువలకు నిబద్ధంగా పోటీలు కొనసాగుతున్నాయి. మీడియా సంస్థలు జర్నలిస్టిక్ విలువలు పాటిస్తూ, తప్పుడు సమాచారాన్ని ప్రచురించే ముందు తగు ఆధారాలతో, వివరణతో ధృవీకరించుకోవాలని జూలియా మోర్లే ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.





పండ్ల పంపిణీ కార్యక్రమం

## అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ

**టీ మీడియా, మే 24, మేడ్చల్:**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా శ్రీ కృష్ణ నగర్ ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ,సాయి సహకార్ అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణి చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో ప్రజా సేవలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చెయ్యాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వనికి మరింత బలం చేకూరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,నర్సింహా రావు ఎటిఎం,డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి సాయి గౌడ్, పూర్ణచందర్, మురళి,వీరబాబు,బుచ్చి రెడ్డి,మోటే శ్రీనివాస్,షాకీర్, గోపాల్, గుమస్తా మధు, జంగిర్, రిజ్వాన్ గార్లతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో** :మాజీ శాసనసభ్యులు మూలమల్ల జయరాములు కి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. వనపర్తి మాజీ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు మూలమల్ల జయ రాములు యాదవ్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మూలమల్ల జయ రాములు యాదవ్ వర్ధంతి సందర్భంగా మర్రికుంటలో వారి సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.వనపర్తి మాజీ శాసనసభ్యులు జయరాములు వర్ధంతి సందర్భంగా వారు వనపర్తి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వనపర్తికి ఎన్నో కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది. ఆయన బీసీ నాయకుడిగా గొప్ప పేరు తెచ్చుకోవడం జరిగింది ఆయనను స్మరించుకుంటూ ఆయన వనపర్తి పట్టణానికి వనపర్తి నియోజకవర్గానికి చేసిన సేవలు కొన్యాడుతూ ఎప్పుడు మరువలేము ఆయన మన మధ్యలో లేకున్నా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ స్మరించుకుంటూ పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయనకు ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్స్ రవి యాదవ్, భాషా నాయక్, శరవంధ, ఎల్ఐసి కృష్ణ, కృష్ణ బాబు, ఉమ్మల రాములు, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, ఏ ఆర్ గౌడ్ అంజి, చీర్ల సత్యం, మేడల రాజు, శంకర్ నాయక్, కిరణ్ మోహన్, రాజ్ మన్యం, భాస్కర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు, శ్రీకాంత్, సంగాకర అనిల్,శశాంక్ సాగర్
తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పించినదృశ్యం


## టీమిండియాలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశప్రజల ఆకాంక్ష. మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదన్నారు ప్రధాని మోదీ.ఢిల్లీలో నీతి ఆయోగ్ ముఖ్యమైన సమావేశం జరిగింది. దేశంలోని చాలా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇందులో పాల్గొన్నారు. దేశా అభివృద్ధి వేగాన్ని మనం పెంచాలని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి కట్టుగా పనిచేసి, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుందన్నారు. భారతదేశం పట్టణీకరణ వైపు వేగంగా కదులుతోంది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల కోసం మనం కృషి చేయాలి. వృద్ధి, ఆవిష్కరణ, స్థిరత్వం మన నగరాల చోదక శక్తిగా మారాలని ప్రధాని మోదీ అన్నారు.అందరి కళ్ళు నీతి ఆయోగ్ సమావేశంపైనే ఉన్నాయి. ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బీహార్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హారజు కాలేదు. సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీ సమావేశం ముగింపు ప్రసంగం చేస్తారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధానమంత్రి నిర్వహిస్తున్న మొదటి ప్రధాన సమావేశం ఇది. సాధారణంగా, పూర్తి కౌన్సిల్ సమావేశం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత సంవత్సరం ఇది జూలై 27న జరిగింది.నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో స్వర్ణాంధ్రపై ప్రజెంటేషన్ ఇచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. ఏపీ ప్రతిపాదనలను ఇతర రాష్ట్రాలు పరిశీలించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ సూచించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని.. గూగుల్, టెక్నాలజీని వాడుతున్నామని తెలిపారు. 2029 నాటికి పేదరిక నిర్మూలనే తమ లక్ష్యమన్నారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌పై పలువురు ప్రశంసలు కురిపించారు.

## తీగలాగితే డొంక కదిలింది

### -మూతపడ్డ మెట్రో ఆసుపత్రి నుంచిసర్టిఫికెట్లు

**టిమీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నగరంలో నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల డొంక కదిలింది. 4 నెలల కిందట మూతపడిన హాస్పిటల్? నుంచి 65 జనన, 8 మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. దీనిపై పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ ఆరోగ్య విభాగం వెంటనే స్పందించి వాటిని క్యాన్సిల్? చేసింది. మరో ఘటనలో ఇతర ప్రాంతాల్లో జన్మించిన నలుగురు పిల్లలకు జీహెచ్ఎంసీ ద్వారా సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. ఈ రెండు ఘటనలతో ప్రమేయమున్న అధికారులు, సిబ్బందిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిపాలన విభాగాన్ని ఆదేశించినట్లుగా జీహెచ్ఎంసీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.



#### అనుమానం వచ్చి

టోలీచౌకిలోని మెట్రో హాస్పిటల్ కొన్నాళ్ల కిందట మూతపడింది. అయినప్పటికీ సదరు ఆసుపత్రి నుంచి తరచూ జనన, మరణాలను ధ్రువీకరిస్తూ బల్దియాకు వివరాలు వెళ్తూనే ఉన్నాయి. డాక్టర్ సంతకంతో పలువురు శిశువులకు జనన, ఎనిమిది మందికి మరణ ధ్రువీకరణ పత్రాలు (డెత్ సర్టిఫికెట్) జారీ చేయాల్సిందిగా అర్జీలు వెళ్లాయి. వాటన్నింటినీ మెహిదీపట్నం సర్కిల్ ఆఫీస్ సిబ్బంది ఆమోదించారు. తాజాగా పోలీసులు ఆ ఆసుపత్రిపై బల్దియాకు ఫిర్యాదు చేయడంతో సర్కిల్ వైద్యాధికారి ఇర్షాద్ విచారణ చేపట్టారు.హాస్పిటల్ నాలుగు నెలలుగా పనిచేయట్లేదని తేల్చారు. సదరు దవాఖానా ద్వారా జారీ చేసిన 73 సర్టిఫికెట్లను రద్దు చేశారు. తదుపరి విచారణలో సర్టిఫికెట్లు పొందిన వారి పేర్లు రియల్‌వా, ఫేక్‌వా, వారు ఎందుకు తీసుకున్నారు, హాస్పిటల్ ఎందుకు జారీ చేసింది వంటి పలు ప్రశ్నలకు సమాధానం లభిస్తుందని, ప్రస్తుతం పోలీసులు విచారణ చేస్తున్నారని జీహెచ్ఎంసీ చెబుతోంది. చట్ట ప్రకారం హాస్పిటల్‌తో పాటు డాక్టర్ గుర్తింపు రద్దు చేయాలని, చర్యలు తీసుకోవాలని కమిషనర్ కర్ణన్ సంబంధిత శాఖలకు లేఖ రాశారు.

#### స్పందించిన యంత్రాంగం

ఇతర జిల్లాల్లో, రాష్ట్రాల్లో జన్మించిన పిల్లలకు కొందరు అధికారులు నగరంలో పుట్టినట్లుగా జనన ధ్రువీకరణ పత్రాలు (ఫేక్ బర్త్ సర్టిఫికెట్‌లు) ఇస్తున్నట్లు ఇటీవల పత్రికల్లో కథనం ప్రచురితమైంది. దానిపై ఆరోగ్య విభాగం అధికారులు అంతర్గత విచారణ (ఇంటర్నల్ ఎంక్వైరీ) చేపట్టి సాఫ్ట్‌వేర్ లోపాలను గుర్తించారు. గత కమిషనర్ ఇలంబర్తి ఆదేశాలతో 'హోమ్ బర్త్' కేటగిరీలో జారీ అయిన 74 సర్టిఫికెట్లను తనిఖీ చేశామని, అందులో శిశు విహార్‌లోని అనాథ పిల్లలకు జారీ చేసిన 38 సర్టిఫికెట్లున్నాయని బల్దియా వెల్లడించింది. మిగిలిన వాటిలో 4 నకిలీవి ఉన్నట్టు గుర్తించింది. ధ్రువపత్రాలు పొందిన తల్లిదండ్రులు, నకిలీ అఫిడవిట్ ఇచ్చిన న్యాయవాది, తనిఖీ రిపోర్టులో సంతకం చేసిన పొరుగింటి వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. అందుకు సహాయపడిన మలక్‌పేట, ఫలక్‌నుమా సర్కిళ్ల హెల్త్ అసిస్టెంట్లను జాబ్? నుంచి తొలగించారు.

## కల్వకుంట్ల ఫ్యామిలీ డైవర్ట్ పాలిటిక్స్

### ౧ ఎమ్మెల్యే మేఘరెడ్డి

**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :** సిఎల్పీ మీడియా పాయింట్లో శినివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని నియంతృత్వ అహంకారతో పరిపాలన చేశారు.కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామా తో తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ నడిపిస్తున్నారు.కవిత లేఖకు సమాధానాలు చెప్పాలి. కెసిఆర్.తన కన్న కూతురికే టైం ఇవ్వలేదు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డవాళ్లను కూడా బయటకు పంపిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది.ఇంటి దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కోవర్టుల గురించి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో లేదు.ప్రతి పక్షంలో ప్రజలు కూర్చోబెడితే కూడా ప్రజల తరపున అందుబాటులో లేదు ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు అవసరం లేదు.మూడు నెలల్లో, గవర్నమెంట్ పడిపోతుందన్న కెసిఆర్ కుటుంబమే పడిపోతుంది.రేవంత్ రెడ్డి సర్కార్ ను కవచం లా కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నాం.మాకు ప్రజలు అండగా ఉన్నారు.కవిత లేఖ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు అని కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు.కసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కవిత చెప్పాలి.సీఎం నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నందుకు రాజీనామా చేయాలా?టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంత మందిని మెడ పట్టి గెంటారో తెలియదా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కి అభ్యర్థులు లేరు. యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి ఇవ్వబోతున్నందుకు రాజీనామా చేయాలా.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు వింటుంటేనే మీ ఇంట్లో నిద్ర కూడా పట్టడం లేదు.టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భరించిన రోజున ఉన్న ఆల నరేందర్, విజయశాంతి, రవీంద్ర నాయక్, విజయ రామారావు అలాంటి ఎందరునో నాయకులను బయటకు పంపిన చరిత్రమీది.ఈటలరాజేందర్, రాజయ్యను బయటికి పంపింది నిజం కాదా,అధికారంలో వచ్చిన తర్వాత 70 రోజులు క్యాబినెట్ లేకుండా పరిపాలన చేసింది మీ అయ్యా కాదా.సిగ్గు శరం లేకుండా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారు.ప్రజలలో పార్టీ బతుకుంది అని చెప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.మీలాంటి అహంకారం పాలన తెలంగాణ ప్రజలకు అవసరం లేదు అన్నారు.



ఎమ్మెల్యే మేఘరెడ్డి

# అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు
- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టిమీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో :** స్టాంప్స్ - రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు.రెండు విడతల్లో కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు.ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ౌ% ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని తెలిపారు.ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు.



#### అదనపు సిబ్బంది నియామకం..

స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.

#### ప్రత్యేక పోర్టల్.

నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ - రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

#### పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి ఆదివారం రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం విఆర్‌వో , విఆర్‌ఎ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్దరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో విఆర్‌వో , విఆర్‌ఎలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.